విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 29, జనవరి 2024

# 29న స్పందన

## సద్వినియోగం చేసుకోవాలి.. కలెక్టర్ ఎం.గౌతమి

**విశాలాంధ్ర-అనంతపురంవైద్యం:** ఈనెల 29వ తేదీన ప్రజాఫిర్యాదుల స్వీకరణ కోసం సోమ వారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో ఉదయం 09:30 గంటల నుంచి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తామని, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజలు వారి వారి సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

# ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

**విశాలాంధ్ర-పామిడి:** పట్టణానికి చెందిన కె. నారాయణ మూర్తి అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా ఆదివారం అనంతపురం పట్టణంలోని కేటీఆర్ కళ్యాణమండపంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన సత్యనారాయణ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.జిల్లా సహాయ కార్యదర్శిగా ఉపేంద్ర సభ్యునిగా రత్నప్రభాకర్, బి.వి. ప్రసాద్‌ను నియమించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ట్రేడింగ్ కార్పొరేషన్ చైర్మన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు టిజి.వెంకటేష్, పోతుల సురేష్, కోట సత్యం పాల్గొన్నారు.

# మరోసారి జగన్ సీఎంగా చేసుకుందాం..

**- ఎమ్మెల్యేగా నన్ను మరోసారి ఆశీర్వదించండి**
**- తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**

**విశాలాంధ్ర-రాప్తాడు:** వచ్చే ఎన్నికల్లో జగన్‌ను సీఎంగా చేసుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైయస్సార్ వారోత్సవాల్లో భాగంగా అనంతపురం రూరల్ మండలంలోని ఉప్పరపల్లి, ఇటుకలపల్లి, పూలకుంట, కందుకూరు, ఆకుతోటపల్లి, చియ్యేడు గ్రామాలకు సంబంధించి అకుతోటపల్లి గ్రామంలో డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి నాటి నుంచి నేటి వరకు 90 శాతం హామీలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి తప్పుడు హామీలతో గద్దెనెక్కి మోసం చేశారన్నారు. మరోసారి మరోసారి ప్రజల్ని మోసగించేందుకు పొత్తులు పెట్టుకుని ప్రజల ముందుకు వస్తూ వైసీపీ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మహిళా మంత్రిగా ఉన్న పరిటాల సునీత డ్వాక్రా రుణాలు మాఫీ చేసే ఆలోచన లేదని అసెంబ్లీలో చెప్పిన మాట వాస్తవం కాదా అని అన్నారు. ఆఫ్టర్ నియోజక వర్గానికి పరిటాల సునీత చేసిన అభివృద్ధి సంక్షేమం శూన్య మన్నారు. జగన్ సీఎం గా చేసుకుని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. మరోసారి తనను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జడ్పిటిసి జూటూరు చంద్ర, ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి, వైస్ ఎంపీపీ చియ్యేడు కృష్ణారెడ్డి, కన్వీనర్ గోవిందరెడ్డి, బండి పవన్ కుమార్, సర్పంచులు గురు ప్రసాద్, సావిత్రిశ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ప్రశాంత్, ఎంపీటీసీలు సోమశేఖర్ రెడ్డి, సునీల్ దత్తారెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ పదో తరగతి మోడల్ పరీక్ష

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్:** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన పట్టణంలో 10వ తరగతి మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల్లో భయం పోగొట్టడా నికి పబ్లిక్ పరీక్షల కంటే ముందు మోడల్ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులే రేపటి సమాజాన్ని మార్చే పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజాన్ని మార్చే శక్తి ఒక్క విద్యార్థులకు మాత్రమే ఉందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరిగే అవినీతి ని కూడా ప్రశ్నించడం నేర్చు కోవాలన్నారు. 480 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లయ్యస్వామి, జిల్లా కోశాధికారి హనుమంతు ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. నాయకులు శశి, మల్లికా ర్జున, నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాకే పురుషోత్తం

**విశాలాంధ్ర-ఉరవకొండ:** గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉరవకొండకి చెందిన సాకే పురుషోత్తం నియమితులయ్యారు. ఆదివారం అనంతపురం లోని గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో పురుషోత్తంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానన్నారు. తనపై రాష్ట్ర నాయకత్వం నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిందని వారి యొక్క ఆశయాలుకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

# కణేకల్లులో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం..

**విశాలాంధ్ర-కణేకల్లు:** కణేకల్లు మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆదివారం లాంచనంగా ప్రారంబించారు. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు, జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ మంజునాథగౌడ్ లు ముఖ్యఅథితులుగా హాజరైయారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీ కలియకతో రానున్న ఎన్నికల్లో విజయం ఖాయమన్నారు. ప్రతిఒక్కరు టిడిపి, జనసేన పార్టీలను ఆశీర్వదించాలని, అప్పుడే మనకు మంచి రోజులు వస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

**విశాలాంధ్ర-ఉరవకొండ:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్రాంతి ప్రభుత్వ ఉపాధ్యాయులు తమన్న అన్నారు. ఉరవకొండ పట్టణంలో త్వరలో ఆవిష్కరించనున్న అంబేద్కర్ విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. ఈ సందర్భంగా తమన్న మాట్లా డుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని ఎన్నో పోరాటాలు నిర్వహించిన గొప్ప మానవతావాది అంబేద్కర్ చరిత్ర ఈ కాలపు విద్యార్థులకు యువతకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉరవకొండ లోని మూడవ వార్డు జోగప్ప బావివీధి ప్రాంతంలో విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉరవకొండ మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మీనుగా గోపాల్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు బాల రామాంజనేయులు, కోనాపురం ఎర్రిస్వామి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాజు మోహన్ పాల్గొన్నారు.

# ఓటర్ యంత్రాంగం నిర్లక్ష్యం..

**విశాలాంధ్ర-పామిడి:** ఎన్నికల సంఘం గత సోమవారం విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాలో తప్పులు సరిదిద్దలేదు, అక్టోబరులో విడుదల చేసిన ముసాయిదా జాబితాలో పేదఎత్తున తప్పులు చోటుచేసుకోవడంతో ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో క్షేత్రస్థాయిలో విచారించి తప్పులు సరిదిద్దుతామని యంత్రాంగం పేర్కొంది. అయితే ముసాయిదా జాబితాలో ఏమేమి తప్పులున్నాయో తుది జాబితాలో కూడా పునరావృతమయ్యాయి. డబుల్ ఎంట్రీలు తొలగించలేదు. అధికార పార్టీ కార్యకర్తలకు రెండేసి చోట్ల ఓట్లు అలానే ఉన్నాయి,డబుల్ ఎంట్రీలు ఓట్లు ఉన్నాయని, టీడీపీ నాయకులు తహసీల్దార్‌కు ఆధారాలతో వినతిపత్రాలు అందజేశారు. కానీ తుది జాబితాలో సవరణలకు నోచుకోలేదు, అవే తప్పులు పునరావృతమయ్యాయి, పామిడి మండలంలోని వైకాపా కార్యకర్తలకు చెందిన ఓ వార్డులో రెండుచోట్ల ఉంది, ముసాయిదా జాబితాలో కూడా ఇలానే ఉంది, అయినా తొలగించలేదు.

# బీసీలను ఇబ్బందులకు గురిచేసిన ఎవ్వరినీ వదలం

**- బీసీలకు ప్రాధాన్యం ఇచ్చింది.. ఇచ్చేది టీడీపీ మాత్రమే : పరిటాల సునీత**

సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల సునీత

**విశాలాంధ్ర-రాప్తాడు:** నియోజకవర్గంలో బీసీలను ఇబ్బందులకు గురిచేసిన ఎవ్వరిని వదిలమని మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరిం చారు. రామగిరిలో నిర్వహించిన జయహో బీసీ సభ హిందూపురం పార్లమెంట్ బీసీసెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో జరిగింది. రామగిరి మండల కేంద్రానికి వచ్చిన పరిటాల సునీతకు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పరిటాల సునీత మాట్లాడుతూ బీసీల కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని... ఈ ప్రాంతంలో పేద వర్గాలు, బీసీలు పడుతున్న ఇబ్బందులను చూసి ఆరోజు పరిటాల రవీంద్రను ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు, నారా లోకేష్ కూడా బీసీలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని, ఎంతో మంది నాయకులను చట్టసభలకు తీసుకెళ్లిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో వైసిపి బీసీలకు ఏం చేసిందని ప్రశ్నించారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా వారికి ఎలాంటి అధికారాలు ఇవ్వకుండా బీసీలను తెర ముందు ఉంచి వెనుక కథ నడిపించేదంతా సీఎం జగన్ వర్గయులేనని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్లకు కనీసం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఇక నియోజకవర్గంలో బీసీలపై దాడులు జరిగితే అక్రమ కేసులు పెట్టారన్నారు. పోలీస్ స్టేషను, తహసిల్దార్ కార్యాలయంలో కూడా లంచం లేనిది కొంతమంది అధికారులు పనిచేయలేదని ఆరోపించారు. అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టిన కొందరు పోలీసు అధికారులను, ప్రభుత్వ అధికారులను గుర్తుపెట్టుకున్నామన్నారు. బీసీలకు రక్షణ చట్టాన్ని కూడా తీసుకొస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు తమ స్వార్థం కోసం అన్నదమ్ముల తగాదాలను కూడా వాడుకుంటున్నారని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనలకు వస్తున్న జనం చూస్తుంటే మన పార్టీ విజయం ఎప్పుడో ఖాయమైందన్నారు. రామగిరి మండలంలో తాను 6వేల పైచిలుకు మెజారిటీ వస్తుందని ఆశిస్తున్నానన్నారు. మరో 75రోజుల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని.. అప్పటి నుంచి ప్రజా పాలన సంక్షేమ, అభివృద్ధి పాలన అంటే ఏంటనేది చూస్తారన్నారు. కార్యక్రమంలో రామ్మూర్తి నాయుడు , మండల కన్వీనర్ సుధాకర్ కురువ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ, మారుతీ ప్రసాద్, పరంధామ యాదవ్, ఆంజనేయులు, శ్రీధర్ నాయుడు పాల్గొన్నారు.

# బాధ్యత మరింత పెరిగింది...

## ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**విశాలాంధ్ర- ఉరవకొండ:** ఉరవకొండలో శనివారం టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నిర్వహించిన రా కదిలి రా అనే కార్యక్రమానికి అంచనాలకు మించి జనం హాజరు కావడంతో టీడీపీ శ్రేణులపై మరింత బాధ్యత పెరిగిందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు కూడా విసుగెత్తిపోయారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటూ భారీ స్థాయిలో ప్రజానీకం చంద్రబాబు సభకు హాజరు కావడం జరిగిందన్నారు. ఉరవకొండలో జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సభ కన్నా అత్యధిక శాతం ప్రజలు హాజరు కావడంతోనే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుంది అన్నారు.. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సాధ్యమని మరోసారి వైసీపీని గెలిపించుకుందామని రాయదుర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తన యుడు మెట్టు విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బొమ్మనహాల్ మండలంలోని సిద్దరాంపురం, కురువల్లి, చంద్రగిరి, గ్రామా ల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. వైసీపీకి ఓటువేసి మరోసారి సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామని కోరారు. పేదల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి జగనన్నకు ఓటువేసి సంక్షేమ పథకాల కొనసాగించుకుందామన్నారు. కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ రామాంజ నేయులు, ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ వెంకటేశులు ,వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, మాజీ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, ఎంసిహెచ్ రాజ్‌కుమార్, ధనంజయ రెడ్డి, కోటిరెడ్డి, పరమేశ్వర, సత్యన్న పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రాణాయామం, యోగపై అవగాహన కల్పించాలి

ధన్వంతరి చిత్రపటానికి పూజలు చేస్తున్న ఆరోగ్యభారతి సంచాలకులు

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** ఐదు, ఆరు తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు ప్రాణా యాయం, యోగ వారికి నేర్పిస్తూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిలభారత ఆరోగ్య భారతి సహాయ సంచాలక్ డాక్టర్ మురళి కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కోర్ట్ రోడ్‌లోని శివ కృపలో ఆరోగ్య భారతి సంస్థ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అఖిలభారత ఆరోగ్య భారతి సహాయ సంచాలక్ డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా ఆరోగ్యభారతి గౌరవాధ్యక్షుడు డాక్టర్ వి.నాగేశ్వరరావు, అవని గడ్డ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందు గా ధన్వంతరి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. సందర్భంగా సహాయ సంచాలక్ మాట్లాడుతూ... ఆరోగ్యభారతి కార్యకర్తలు ఒక పాఠశాలను, వాకింగ్ క్లబ్ సభ్యులను, రోటరీ క్లబ్ వాళ్లతో అనుసంధానం చేసుకొని యోగా ప్రాణాయామం గురించి అవగాహన కల్పించాలన్నారు. సీనియర్ సిటిజన్, విశ్రాంతి ఉద్యోగులకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల వారికి మనమెంతో మనోధైర్యాన్ని ఇచ్చిన వారం అవుతాం అన్నారు. కార్యక్రమంలో రమణబాబు, కృష్ణమూర్తి, రామకృష్ణ, కిషోర్, మల్లికార్జున, పిరమిడ్ ధ్యాన మందిరం హరి, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీలో చేరికలు..

**విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ :** ఆదివారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, మీటర్ రీడర్స్ ఎనర్జీ అసిస్టెంట్లు జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 300 మంది కార్మికులు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీలో చేరడం జరిగింది. ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు కార్మికులందరినీ సాదరంగా ఏఐటీయూసీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం బాల కాశిలు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు ఏ సమస్య వచ్చిన ఏఐటీయూసీ అండగా ఉంటుందని చెప్పారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ చేయకుండా ముఖ్య మంత్రి మోసం చేశాడని ఇప్పటికైనా వీరందరినీ సంస్థలు విలీనం చేసి నేరుగా వేతనాలు ఇవ్వాలన్నారు. సంస్థలో నెలవారి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎనర్జీ అసిస్టెంట్ల సమస్య పరిష్కరించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ముఖ్య నాయకులు ఇబ్రహీం, రమేష్ బాబు, రమాదేవి, ప్రకాష్, కోటేశ్వరరావు, దస్తగిరి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

**కమిటీ ఎన్నిక :** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు మీటర్ రీడర్స్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాజారెడ్డి, జనరల్ సెక్రెటరీగా ఎస్.వి రమాదేవి, జాయింట్ సెక్రెటరీలు మంజునాథ, రమేష్ బాబు, అధ్యక్షు లుగా జిలాని, వైస్ ప్రెసిడెంట్ బాలు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఇబ్రహీం,ఆఫీస్ బేరర్స్ జి.ప్రకాష్, హరికృష్ణ, హెచ్.ప్రకాష్, ధనుంజయ్, నూర్ భాషా, రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 మరియు ప్రగతి పథం యూత్ అసోసి యేషన్, ఎస్వార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 7రోజుల స్పెషల్ క్యాంప్‌లో భాగంగా కురుగుంటలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ మానసిక వైద్య నిపు ణులు డాక్టర్. గరుగు బాలాజీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.విష్ణుప్రియ, కురుగుంట ఎమ్.పీ.టీ.సి. కిరణ్ కుమార్‌రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే.జయమారుతీ పాల్గొన్నారు. 150 మం దికి వైద్యం అందించారు. మధ్యాహ్నం సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఓ.ప్రణతి, ఆర్ట్స్ కళాశాల జువాలజి లెక్చరర్ జి.ఎల్.ఎన్. ప్రసాద్ పాల్గొని జెండర్ ఈక్వాలిటీ బాల్య వివాహాలపై విద్యార్థు లకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడువైపు తొందరగా ఆకర్షితులు అవుతారు కనుక వాటి పట్ల జాగ్రత్తగా ఉంటూ చదువు సమాజం పట్ల బాధ్యత తో ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఎస్ఎస్ రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత జి.నందిత, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి బదిలీ

**విశాలాంధ్ర, యాడికి :** యాడికి మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గురు ప్రసాద్ రెడ్డిని బదిలీ చేస్తూ ఆదివారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో యాడికి మండలం నుంచి డి.హీరేహెహాల్ మండలానికి బదిలీ చేశారు, త్వరలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు

# సీపీఎస్‌ను రద్దు చేయాలని చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి

చంద్రబాబుతో మాట్లాడుతున్న ఉద్యోగ సంఘం నాయకులు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** సీపీఎస్ విధానాన్ని రద్దు చేయుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ ఏపీ సిపిఎస్‌ఈఏ ఉరవకొండ జోనల్ ఉద్యోగులు టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును కలిసి విజ్ఞప్తి చేశారు. ఉరవకొండలో జరిగిన రా కదిలిరా కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు నాయుడును ఆదివారం ఉద్యోగులు కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు మాట్లాడుతూ మీరు దేశంలోని మొదటిసారిగా ఫామిలీ పెన్షన్, గ్రాటిట్యూ అమలు చేసారని...అలాగే సీపీఎస్ విధానాన్ని కూడా పూర్తిగా రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేయాలని, 3 లక్షల మంది సీపీస్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలపై చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమం లో..జిల్లా అదనపు కార్యదర్శి శర్మస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హరి, యుగంధర్, చంద్ర, పూల బాషా, వేణు, గంగాధర్, వెంకట స్వామి, జగన్నాథ్, పోతురాజు, వలి, మోహన్, రామంజి, అంజి, మునుస్వామి, సురేష్, అమరేంద్ర పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడును కలిసిన టీడీపీ నాయకులు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** రా కదిలి రా అనే కార్యక్రమానికి ఉరవకొండ కి వచ్చిన టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును ఆదివారం ఉరవకొండలో తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు సభ్యులు మీనుగా రామాంజనేయులు, టిడిపి విభాగం రాష్ట్ర ఎంటీసీ సాధికార సభ్యులు గోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. రా కదిలి రా అనే కార్యక్రమాన్ని ఉరవకొండలో నిర్వహించడం పట్ల చంద్రబాబు నాయుడుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అంధకారంలో ఉన్న రాష్ట్రానికి వెలుగులు నింపడానికి మీరు మరోసారి ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 29, జనవరి 2024




## నాసిన్‌లో అగ్నిప్రమాదం

- విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రూ.3 లక్షల ఆస్తి నష్టం
- ఇటీవలే పీఎం చేతుల మీదుగా నాసిన్ ప్రారంభోత్సవం
- అగ్నిప్రమాద దృశ్యాలు వైరల్ ...

**విశాలాంధ్ర-గోరంట్ల:** మండలంంలోని పాల సముద్రం నాసిన్ (నేషనల్ కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ అకాడమీ)లో ఆది వారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించింది. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన నాసన్ కంపెనీలో అగ్నిప్రమాదం జరగడంతో ప్రజల్లో ఈ విషయం చర్చనీయాంశమైంది. అకాడమీలో ఆది వారం మధ్యాహ్నాం అగ్ని ప్రమాదం సంభవించి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించి నల్లటి పొగలు నూతన భవనాలు చుట్టూ ఆవరించడంతో గ్రామంలోని కొంతమంది యువకులు వాటిని గమనించి తమ సెల్‌ఫోన్లలో బంధించి సామాజిక మాధ్యమాల లో వైరల్ చేశారు. స్థానికులు సైతం చరవాణిలో ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ ఫొటోలు వైరల్‌గా మారి సోషల్ మీడియాలో చక్కర్లుకొట్టాయి, ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, విలేకరులు నాసిన్ అకాడమీ వద్దకు వెళ్లగా అక్కడి సిబ్బంది ఇక్కడ ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగలేదని బుకాయించారు. ప్రధాన గేటు వద్దే ఆపివేశారు, అయితే ఈ ప్రమాదం ఎలా సంభవించిందో వివరాలు తెలియ రాలేదు. ప్రమాదంలో విలువైన సామగ్రి ఎంత మేర నష్టం వాటిల్లింది అన్న విషయాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఈ ప్రమాదంపై నాసిన్ అధికారులు కనీసం వివరాలు తెలపడానికి కూడా ఇష్టపడ లేదు. నూతన లైబ్రరీ భవనంలో అగ్ని ప్రమాదం జరిగి దాదాపు రూ.3 లక్షల ఆస్తి నష్టం వాటిలినట్లు ప్రాథమికంగా తెలిసింది.

## మంత్రి ఉషశ్రీ పర్యటనకు అపూర్వ స్వాగతం

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ మండలం నందు ఆదివారం రాష్ట్ర శిశు మహిళా సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పెనుకొండ నియోజకవర్గానికి పార్టీ ఇన్చార్జిగా నియమిం చినందున ఆమె ఆదివారం హరిపురం, గ్రామం నుంచి కురుబవాండ్లపల్లి, మోటార్పల్లి, చిన్నపరెడ్డిపల్లి, అమ్మవారి పల్లి, గుట్టురు, మక్కజిపల్లి తండా, వెంకటగిరి పాలెం, చంద్రగిరి, గొల్లపల్లి, దుద్దేబండ, గొందిపల్లి గ్రామా లలో మంత్రి పర్యటించగా ఆమెకు పలు గ్రామాలలో గ్రామ స్తులు ఘన స్వాగతం పలుకుతూ మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేదల బతుకులు వెలుగులో నింపిన మహానుభావుడిగా వర్ణిస్తూ అటువంటి వ్యక్తిని మీ చల్లని మనసుతో మళ్లీ దీవించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు వేములేటి ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, బార్ అసోసియే షన్ అధ్యక్షుడు నాగ రాజు, మారుతి, మునీమడుగు శ్రీనివా సులు, సుధాకర్‌రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి సర్పంచులు, నాగమూర్తి, అశ్వర్‌తప్ప, రత్నమ్మ, లక్ష్మీ ఆదినారాయణ, గౌతమి, ఎంపీటీసీలు నిర్మల, సింగల్ విండో అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, కొండల రాయుడు, వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు,

## ఎండిఎస్‌లో ధర్మవరం ఆణిముత్యానికి రాష్ట్ర ప్రథమ ర్యాంకు

### - వైస్ ఛాన్సలర్ చేతులమీదుగా గోల్డ్‌మెడల్ స్వీకరణ

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ పెద్దకోట్ల ఉషారాణి, 18వ వార్డు వైసిపి ఇన్చార్జ్ కాలంగి శ్రీనివాసులు ఏకైక పుత్రిక పెద్దకోట్ల కాలంగి మనీషా వైఎస్ యూనివర్సిటీలోని ఎండిఎస్, పేడో డొంటిక్స్ అండ్ ప్రైవేటు డెంటిస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించారు. గీతం యూనివర్సిటీ లో జరిగిన కాన్వకేషన్‌లో మధ్యప్రదేశ్ మెడికల్ యూని వర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ అశోక్ మల హెూత్ర చేతులమీదుగా గోల్డ్ మెడెల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తన కుమార్తె కాలంగి మనీషా చిన్నతనం నుంచి చదువు పట్ల ఆసక్తి చూపేదని, నేడు ధర్మవరం కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేయడం చాలా సంతోషం గా ఉందని పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాటం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

**విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు:** భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం భవన కార్మికుల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణంలో పనిచేస్తున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు లేక కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమాన్ని నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. భవన నిర్మాణ నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టిందని ఆరోపించారు. ఇప్పుడు ఏ ఒక్క కార్మికునికి సహాయం అందడం లేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రతి కార్మికున్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇండ్లు కేటాయించాలని కోరారు. భవన నిర్మాణ సమస్యలపై దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక జిల్లా కన్వీనర్ రామచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి చలపతి, మండల భవన నిర్మాణ కార్మిక నాయకులు అంజినప్ప, రమణ, దేవేంద్ర, గంగరాజు, వాన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యం..

### - టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి

**విశాలాంధ్ర-బుక్కపట్నం:** టీడీపీ ప్రభుత్వం ద్వారానే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలు అన్ని రకాలుగా వెనుకబడ్డా రని సత్య సాయి జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు.ఆదివారం మండల పరిధిలోని జానకపల్లి గ్రామంలో పార్టీ ఆదేశాల మేరకు బీసీల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైసీపీ ప్రభుత్వంలో బీసీలు అన్ని విధాలుగా అణిచివేతకు గురయ్యారని, బీసీలపై కక్షపూరిత ధోరణలో ప్రభుత్వం వ్యవహరిస్తుం దని విమర్శించారు. టిడిపి వలనే బీసీలకు రాజకీయం గా ఆర్థికంగా, అభివృద్ధి చెందారని, టిడిపి ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేసిబీసీ కార్పొరేషన్ ద్వారా బీసీలను అన్ని రకాలుగా అభివృద్ధి పదంలో నడిపించారని తెలిపారు.వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీ కార్పొరేషన్లనిధులు మంజూరు చేయకపోగా,నిధులను దారి బీసీలను నమ్మకం ద్రోహం చేసిన వ్యక్తి జగన్మో హన్‌రెడ్డి అని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు బడుగు బలహీన వర్గాలు ఎదురుచూస్తున్నారని, జగన్మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో టీడీపీ ప్రభుత్వాన్ని ఆదరించి, పార్టీ గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఉప సర్పంచ్ నారా యణస్వామి, చెన్నప్ప, రమణ, గంగాద్రి, వెంకట రాముడు, నాగరాజు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో వైఎస్ఆర్..

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సం క్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి హృదయాల్లో చిర స్థాయిగా మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డి, నిలిచి పోయారని పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని బైరాపురం గ్రామంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విగ్రహ ఆవిష్కరణ చేసి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి కూడా చేయని విధంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్‌ది అన్నారు. రైతులకు పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్తు అందించారు అన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. అంటే ఆయనే మార్గదర్శ కుడు అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డప్పరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సోమ శేఖర్ రెడ్డి, ఆస్పెత్ర రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకట్రాముడు, గంగరాజు పాల్గొన్నారు.

## లెటర్ రైటింగ్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి

**విశాలాంధ్ర-హిందూపురం :** యూనివర్సల్ పోస్టల్ యూనియన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ లెటర్ రైటింగ్ కాంపిటీషన్ (2023-24)లో ఆంధ్రప్రదేశ్ సర్కిల్ లెవెల్‌లో స్థానిక కిరికెరలోని ఎల్.ఆర్.జి. విద్యాలయం విద్యార్థిని ఎస్.ఎస్.సౌమ్య రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిని గెలుచుకుంది. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పాఠశా లలో జరిపిన జెండా వందన కార్యక్రమంలో పెనుగొండ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ విమల్‌కుమార్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ అధికారి నరసింహమూర్తి, కిరికెర సబ్ పోస్ట్ మాస్టర్ జె. శ్రీనివాసులు పాల్గొని విద్యార్థిని సౌమ్యకు రూ.25వేల నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. సౌమ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.ప్రసాద్, సెక్రటరీ బాల సుందరం, ఏవో సంజీవరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయండి

**విశాలాంధ్ర-ధర్మవరం:** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని, అదేవిధంగా న్యాయవాదుల సమస్యలను కూడా పరిష్కరించవలసినదిగా ధర్మవరానికి చేరుకున్న జిల్లా పోర్టు పోలియో హైకోర్టు జడ్జి కె.మన్మధరావుకి వినతి పత్రాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు అందజేశారు. ఈ సందర్భం గా జడ్జిని గౌరవపూర్వకంగా కలిసి, కోర్టు న్యాయవాదుల సమస్యలను వివరించారు. ధర్మవరం పోలీస్ గెస్ట్ హౌస్ లో జడ్జి గారిని కలవడం జరిగిందని తెలిపారు. అనంతరం స్పందించిన జడ్జి మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్క రించే విధంగా తన వంతు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాఘవేంద్ర, సీనియర్ న్యాయవాది అతావుల్లాపాల్గొన్నారు.

## అన్నదాన సత్రం నిర్మాణానికి విరాళం

### - కౌన్సిలర్ సరితాల ఆశాబి దంపతులు

**విశాలాంధ్ర-ధర్మవరం:** అనంతపురం జిల్లాలోని గూగూడు మండలంలో గల గూగుడు కుల్లాయి స్వామి అన్నదాన సత్రం నిర్మాణానికి ధర్మవరం పట్టణం 28వ వార్డు కౌన్సిలర్ సరితాల ఆశాబి, భర్త చరితల భాష దంపతులు ఆదివారం రోజున దంపతులు గూగూడు కుళాయి స్వామిని దర్శించుకుని, అనంతరం తమవంతుగా రూ.1.25 లక్షల విరాళాన్ని ఆలయ ధర్మకర్తకు అందజేశారు. తదుపరి ఆలయ ధర్మకర్తలు దంపతుల పేరిటన చదివింపులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని గుడ్ సెట్ కొట్టాలా (తోట దగ్గర) కు చెందిన పి.అంకాలమ్మ (79) భర్త లేట్ పుల్లయ్య నాయుడు ఆదివారం మృతి చెందగా, కుటుంబ సభ్యులు నేత్రదానం కోసం విశ్వ దీప సేవా సంఘం వారికి సమాచారాన్ని అందించారు. సంఘం వారు జిల్లా అంధత్వ నివారణ సంస్థ హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు నేత్రాలను సేకరించారు. తదుపరి నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యుల్లో కుమారుడు పివిఎస్. నాయుడు, తమ్ముడు ఆర్.నాయుడు, నగేష్ నాయుడు ఆదినారాయణకు విశ్వదీప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గాజుల సురేష్, ఉపాధ్యక్షుడు టిసి. శేఖర్ రెడ్డి, కార్యదర్శి దేవరకొండ చంద్రశేఖర్, ధనుంజయ, కేశవరెడ్డి, జూజారు రఘు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవలు అందించడమే కర్తవ్యం..

### - ఆలయ అధ్యక్షుడు బంధనాథం రమణ

**విశాలాంధ్ర-ధర్మవరం:** పేదలకు వైద్య సేవలు అందించ డమే మా కర్తవ్యం అని ఆలయ అధ్యక్షులు బంధనాదం రమణ కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, డివి. వెంకటేశ్వర్లు (చిట్టి) పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణం లోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి ఆలయ ఆవరణలో 95వ ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం దాతలుగా కీర్తిశేషులు దాసరికేసమ్మ, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వీరి కుమారుడు రమాదేవి, డివి. వెంకటేశ్వర్లు (చిట్టి) అండ్ సన్స్ వారు వ్యవహరించడం జరిగిందని, తదుపరి దాతలను సత్కరించడం జరిగిందన్నారు. 230 మంది రోగులకు ఉచిత వైద్య చికిత్సలతో పాటు ఒక నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ వివేకుల్లాయప్ప, డాక్టర్ వెంకటేశ్వరులు, డాక్టర్ సాయి స్వరూప్, డాక్టర్ డివి. జై దీపు నేత వైద్య చికిత్సలను అందించడంతోపాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. డాక్టర్ వినయ్ చేత రోగుల జబ్బులకు తగిన మందులను పంపిణీ చేశారు. అంతేకాకుండా ప్రతినెల 150 మంది అనాథలకు, ఒంటరి వాళ్లకు నెలకు 200 రూపాయల చొప్పున పెన్షన్ కూడా ఆలయ కమిటీ తరఫున దాతల సహాయ సహకారములతో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నాగరాజు, మామిళ్ళ అశ్వర్థ నారాయణ, పెద్దకోట్ల విజయ్, పెద్దకోట్ల భాస్కర్, మేకల శివయ్య, బండి ఆంజనేయులు, ఆదినారాయణ, వెంగముని, పోతులయ్య, దాసరి దేవా పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధే వైసీపీ బలం

### దుద్దుకుంట ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన పెద్దగుట్లపల్లివాసులు

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమమే వైసిపి ప్రభుత్వం బలమని శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఓడీసీ మండలం సున్నంపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగుట్లపల్లికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలోకి చేరారు. అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చూసి పలువురు పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో వడ్డే వేపన్న, శ్రీనివాసులు, జయమ్మ, పల్లపు రమణమ్మ, చల్ల లక్ష్మీనారాయణ, అంజప్ప, జెరిపిటి వెంకటస్వామి, తదితరులు సుమారు 30 కుటుంబాల వారు వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని ఎమ్మెల్యే చేపట్టిన కార్యక్రమాలను ఆకర్షించి పార్టీలో చేరామన్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో వైసిపి గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి,,

### - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

క్రీడాకారుల బృందం సభ్యులు...

**విశాలాంధ్ర-ధర్మవరం :** క్రీడలు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ముగిసిన క్రికెట్ క్రీడా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. తదుపరి క్రికెట్ కి రాకడలను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఎమ్మెల్యే కొంతసేపు క్రికెట్ ఆడి అందరిని ఉత్సాహ పరిచారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ బత్తలపల్లి ధర్మవరం టౌన్ తో క్రికెట్ పోటీలు నియోజకవర్గముకు ఫైనల్ గా నిర్వహించగా బత్తలపల్లి 74 స్కోర్లు ధర్మవరం టౌన్ 70 స్కోర్ లు చేశాయని, ఇందులో బత్తలపల్లి మండలం విజేతగా ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు. బత్తలపల్లి టీము పుట్టపర్తి లో జరిగే జిల్లాకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, డీఈ వీరేష్, కార్యాలయ సిబ్బంది రాజేష్ నాయక్, పట్టణ వార్డు ఇంచార్జి నాయకులు, క్రికెట్ క్రీడాకారులు, పీఈటీలు పాల్గొన్నారు.

## పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం ..

**విశాలాంధ్ర-ధర్మవరం:** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లయన్స్ క్లబ్ ముఖ్య లక్ష్యమని లయన్స్ క్లబ్ కార్యదర్శి రాజ గోపాల్ కోశాధికారి వేణుగోపాలచార్యులు, సీనియర్ సభ్యులు పళ్లెం వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్ ఉచిత కంటి చికిత్స శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి చికిత్స శిబిరం దాతగా కీర్తిశేషులు సి.నాగభూషణం వారి జ్ఞాపకార్థం వారి కుమారులు లయన్. సి. జగదీష్ వ్యవహరించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహణ ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ శిబిరంలో45 మంది కంటి రోగులు పాల్గొనగా, 23 మంది కంటి ఆపరేషన్కు ఎంపిక కావడం జరిగిందని, వీరందరికీ షెడ్యూల్ తేదీ ప్రకారం పట్టణంలోని ఎర్రగుంటలో గల లయన్స్ క్లబ్ ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లతో పాటు ఉచిత కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసే రాధాకృష్ణ, చందా నాగరాజు, రమేష్‌బాబు, నాగేంద్ర, పళ్లెం వెంకటేష్, ఆదర్శ సేవా సంఘం వ్యవస్థాపకులు కృష్ణమూర్తి, పుట్లూరు నరసింహులు, కంటి రోగులు, వారి సహాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయక దేవస్థానంలో వేద పఠనం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని యాదవ వీధిలో గల శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవస్థానంలో ఆదివారం 20 మంది అర్చకుల చేత గణపతి ఉపనిషత్తు సహస్ర వేద పారాయణం(గణపతి వేద పఠనం) నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు మాలగుండ్ల మల్లికార్జున, కార్యదర్శి రమణారెడ్డి, కోశాధికారి సురేష్ బాబు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ దేవస్థానంలో లోక కళ్యాణార్థం దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా జరుగుటకు ఈ కార్యక్రమాన్ని పండితులు ద్వారా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సహస్ర వేద పారాయణం 1000 సార్లు ఐదు గంటల పాటు నిర్విఘ్నంగా నిర్వ హించడం జరిగిందన్నారు. కార్యక్రమం ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, రాజశేఖర్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు.


మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జీగారి కోర్టులో - ధర్మవరం

O.S. 41/2018

Between:

పిటిషనర్ (వాది) : D.Chenna Reddy @ Nadipi Chenna Reddy

And

రెస్పాండెంట్ (ప్రతివాదులు) : D.Krishna ReddY (Died) by LRS

**Notice to Defendents Nos 4 and 6**

పై దావాలో వాది అయిన D.Chenna Reddy @ Nadipi Chenna Reddy అతని తమ్ముడు అయిన ప్రతివాది D.Krishna Reddy పైన భాగపరిష్కారం కొరకు దావా వేసియున్నారు. ఈ దావా పెండింగ్‌లో ఉన్నప్పుడు ప్రతివాది అయిన D.Krishna మరణించారు. అతని స్థానంలో అతని వారసులును ఈ దావాలో చేర్చడం జరిగింది. ఇందులో ప్రతివాదులైన D4 మరియు D6 అయిన D.Udaya Sree, D/o late Krishna Reddy, D.Manorama, D/o Krishna Reddy, both are Nelakota Village, Dharamavaram హాజరు నిమిత్తం 05-02-2024వ తేదిన వాయిదా ఉన్నది. కావున మీరు అనగా 05-02-2024న ఖుద్దున గాని, వకీలు ద్వారా కాని Senior Civil Judge Court, Dharmavaram నందు ఉదయం గం॥10-30ని॥లకు హాజరు కాగలరు. అట్లు హాజరు కానియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించడము జరుగుతుంది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది ; 05-02-2024

ఏ.క్రిష్ణమోహన్, యం.ఏ.ఎల్.ఎల్.బి., న్యాయవాది - ధర్మవరం.


## గురుకులంలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- విద్య నేర్పిన మా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం
- విద్యతోనే సమాజంలో గుర్తింపు
- గురుకుల పాఠశాలల కార్యదర్శి కృష్ణ మోహన్..

కార్యక్రమంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు , మాట్లాడుతున్న క్రిష్ణమోహన్

**విశాలాంధ్ర లేపాక్షి :** విద్యాబుద్ధులు నేర్చుకొని ఈరోజు ఉన్నత స్థానంలో ఉన్నామంటే గురుకులమే మాకు దేవాలయం అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పాఠశాలలో 35వ వార్షికోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 35 సంవత్సరాల తరువాత విద్యార్థులు కలయిక వల్ల వారి ఆనందానికి అవధులు లేకపోయింది. అంతకు మందుగా మహాత్మాజ్యోతిబా పూలే విగ్రహ ఆవిష్కరణ, పూర్వ విద్యార్థులచే పైలాన్ ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాలల కార్యదర్శి ఏ.క్రిష్ణ మోహన్ మాట్లాడుతు పూర్వ విద్యార్థులందరు ఇలాంటి వేడుకలు జరుపుకోవడం పాఠశాలలకు మంచి శుభ పరిణామమని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయిని మించిన విద్యను అందిస్తామని, ఈ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో వివిధ హెూదాల్లో పనిచేస్తున్నారని గుర్తు చేసారు. పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో పాఠశాల మరింత అభివృద్ధి చెందుతున్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. వివిధ స్థాయిలో స్థిరపడిన విద్యార్థులకు సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్ పాటు పూర్వ ప్రధానాచార్యులు నాగేశ్వరరావు, రెడ్డప్ప నాయుడు శాంతాలక్ష్మి, కేశవులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, మునయ్య, నటరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 29, జనవరి 2024

## కాంగ్రెస్ పార్టీ సమావేశానికి భారీగా తరలిన శ్రేణులు..

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ నియోజకవర్గం నుంచి ఆదివారం అనంతపురంలో నిర్వహించనున్న పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమావేశానికి పీసీసీ ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్, నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహులు, ఆధ్వర్యంలో 40 వాహనాలతో ఊరేగింపుగా వెళ్లారు. ముందుగా పెనుగొండ అంబేద్కర్ సర్కిల్‌లో పెద్ద ఎత్తున బాణాసంచా పేలుచుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలని, జై కాంగ్రెస్, అంటూ నినాదాలు చేస్తూ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అనంతపురం వెళ్లారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమాలకు హాజరైన బొంబాయి రమేష్, కాసా

**విశాలాంధ్ర-యాడికి :** తాడిపత్రి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో సవారీ వారి వివాహానికి మరియు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో దాదా పీర్ వెడ్స్ ముబీనా వారి వివాహ కార్యక్రమానికి అదేవిధంగా యాడికి మండల కేంద్రానికి చెందిన ఖాజా కుమార్తె వివాహానికి యాడికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలకు ఎంపీటీసీ సభ్యులు గొడ్డుమర్రి రామమోహన్, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, చిట్టెం రెడ్డి బాలరెడ్డి, పామిశెట్టి నాగరాజు, సులేమాన్ డి.భాషా దూద్ వలి పాల్గొన్నారు.

## షర్మిల సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు..

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** అనంతపురంపురం లలిత కళాపరిషత్తులో ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ సమావేశం జరుగుతున్నందున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ వైయస్ షర్మిల, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు, మీరు విచ్చేయుచున్న సందర్భంగా కొత్తచెరువు మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లారు. సందర్భంగా మండల కన్వీనర్ బెల్లం నజీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ కూడా గట్టిపోటీ ఇస్తుందని షర్మిల నాయకత్వంలో పార్టీ బలపడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్, శివారెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

## జటాయు మోక్షఘాట్ అభివృద్ధికి కృషి చేస్తాం..

- టీటీడీ అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం..
- లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమా నందన్..

**విశాలాంధ్ర-లేపాక్షి:** జటాయు మోక్ష ఘాట్ గుప్త కామేశ్వరుడు కోనేరు జటాయు దేవాలయ పరిసరాలను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పరిశీలించారు. ఆదివారం ఉదయం బింగిపల్లి రోడ్డు సమీపంలోని ఘాట్లో గతంలో కొన్ని పనులు చేసి మిగిలిన పనులను పూర్తీ కాకనే వదిలేయడం జరిగింది వాటిని పరిశీలించిన చైర్మన్ గతంలో ఎవరు పనులు నిర్వహించారు. ఈ దేవాలయాలకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులతో పాటు స్థానిక ప్రజలు గ్రామ పెద్దలతో సలహాలు తీసుకుని జటాయు ఘాట్ అభివృద్ధికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టిటిడి చైర్మన్ భూమా కరుణాకర్ రెడ్డి దృష్టికి వెంటనే తీసుకెళ్లి వాటి అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## మైసూరులో అలరించిన జార్జియా కల్చరల్ ఫెస్టివల్ ప్రోగ్రామ్

**విశాలాంధ్ర-గోరంట్ల:** కర్ణాటక ప్రభుత్వం, పర్యాటక శాఖ సహకారంతో యూని వర్సిటీ, ఇండియా జార్జియా కల్చరల్ ఫెస్టివల్ 3వ రోజును నిర్వహించింది. దీనిలో 39 మంది జార్జియన్ కళాకారులు, ప్రముఖ వ్యక్తులు మైసూర్ ఉత్సవానికి హాజరయ్యారు, అలాగే మైసూర్‌లో వివిధ సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. జార్జియా నుంచి వచ్చిన ప్రతినిధులను డిప్యూటీ కమిషనర్ ఎస్‌కెవి రాజేంద్ర, ఐఎఎస్‌లు సత్కరించి హర్షం వ్యక్తం చేశారు. జార్జియన్ ప్రదర్శనలు మైసూర్ ఉత్సవాలకు గొప్ప రంగును జోడించి బహుళ సాంస్కృతికంగా మార్చాయని అన్నారు. ఇది మైసూరు ఉత్సవానికి అంతర్జాతీయ సాంస్కృతిక కోణాన్ని ఇచ్చిందన్నారు, పండుగ సందర్భంగా అంతర్జాతీయ ప్రదర్శనలు రావడంతో ప్రేక్షకులు థ్రిల్‌కు గురయ్యారని, చాలా సంతోషంగా ఉందన్నారు. బెస్ట్ యూనివర్సిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. జార్జియన్ ప్రతినిధి బృందాన్ని తీసుకురావడానికి ఈ చొరవ తీసుకున్నందుకు ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం, బెస్ట్ చైర్మన్ భరత్ లాల్ మీనా ప్రయత్నాలను ప్రశంసించారు. ఆవిష్కరణ కర్ణాటక, దేశంలో సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయం ఉపయోగ పడుతుందన్నారు, హాజరైన భరత్ లాల్ మీనా టూరిజం శాఖ, కర్ణాటక ప్రభుత్వం, జిల్లా పరిపాలన మైసూర్, జార్జియా నుండి వచ్చిన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మైసూర్ ఉత్సవంలో జార్జియన్ ప్రతినిధి బృందం పాల్గొనడం సాధ్యమైందన్నారు, జార్జియన్ ప్రతినిధులు మైసూర్ ప్యాలెస్ మ్యూజియంను సందర్శించి సంస్కృతిని చూసి ఆశ్చర్యపోయారు. బెస్ట్ నిర్వహించే 5 రోజుల ఇండియా జార్జియా కల్చరల్ ఫెస్టివల్‌లో భాగం అన్నారు, ఇన్నోవేషన్ యూనివర్సిటీ, మాండ్రోల్ లేక్‌సైడ్ క్యాంపస్, సత్య సాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం మరియు శాంతియుత భవిష్యత్తు కోసం ఎన్‌జిఒ కల్చరల్ డైవర్సిటీ, జార్జియా సహకారంతో ఎస్‌హెచ్ దర్పణ్ ప్రసార్ నేతృత్వంలో అప్నాదేశ్ మైసూర్ వాలంటీర్లు మద్దతును అందించారు.

## దంతాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి..

### డాక్టర్. రాఘవేంద్ర, డాక్టర్. నరసింహులు

మాట్లాడుతున్న వైద్యులు

**విశాలాంధ్ర-ధర్మవరం:** దంతాల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కాస్మోటిక్ దంత వైద్య నిపుణులు జి.రాఘవేంద్ర, కన్ను,వృద్ధుల వైద్య నిపుణులు, రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ ఎస్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ పక్కన, ఎల్పీ సర్కిల్, సిద్దయ్య గుట్ట వద్దగల శ్రీ రాఘవేంద్ర జనరల్ అండ్ డెంటల్ క్లినిక్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ కంటి వైద్యాధికారి కన్ను వృద్ధుల వైద్య నిపుణులు డాక్టర్. ఎస్. నరసింహులు, 21వ వార్డు కౌన్సిలర్ కత్తే ఆదిలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి సమాజంలో దంతాల పట్ల చాలామంది ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అనారోగ్య కారణాలవల్ల వైద్య చికిత్సలు పొందుతున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో దంత వైద్య నిపుణులు రాఘవేంద్ర ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం, సంతోషించదగ్గ విషయమని తెలిపారు. పేద ప్రజలకు దంత వైద్య శిబిరం నిర్వహించడం ఒక వరం లాగా మారిందని తెలిపారు. దంత వైద్యంతో పాటు జ్వరం, మలేరియా, టైఫాయిడ్, తలనొప్పి, మోకాళ్ళ నొప్పులు, సాధారణ జబ్బులకు జనరల్ డాక్టర్ జి.నాగార్జున చే వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. శిబిరానికి దాదాపు 200 మంది దాకా రోగులు రాగా వారికి ఉచిత వైద్య చికిత్సలతో పాటు మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ డాక్టర్ జి. చౌదయ్య, కౌన్సిలర్ భర్త కత్తె పెద్దన్న, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మరోసారి వైసీపీని గెలిపించుకుందామని రాయదుర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టుగోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బొమ్మనహాల్ మండలంలోని సిద్దరాంపురం, కురువల్లి, చంద్రగిరి, గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్‌రెడ్డి అందించే సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. వైఎస్ఆర్ సీపీకి ఓటు వేసి మరోసారి సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించు కుందామని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు. పేదల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి జగనన్నకు ఓటువేసి సంక్షేమ పథకాల కొనసాగించుకుందామన్నారు. కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ రామాంజనేయులు, ఎంపీపీ పద్మా చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ వెంకటేశులు, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, మాజీ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, ఎంసిహెచ్ రాజ్‌కుమార్, ధనంజయ రెడ్డి, కోటిరెడ్డి, పరమేశ్వర, పయ్యావుల సత్యన్న, జయరాం రెడ్డి, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, ముక్కన్న, ఖాసిం వలి పాల్గొన్నారు.

## అనంతరెడ్డి సేవలు మరువలేనివి...

- మాజీ ఎమ్మెల్యే అనంతరెడ్డి వర్ధంతిలో
ధర్మవరం నియోజకవర్గం టీడీపీ బాధ్యుడు పరిటాల శ్రీరామ్
- ఘనంగా నివాళులర్పించిన నాయకులు

నివాళులు అర్పిస్తున్న పరిటాల శ్రీరాం, నాయకులు

**విశాలాంధ్ర-బత్తలపల్లి :** మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అనంతరెడ్డి సేవలు మరువలేనివని ధర్మవరం నియోజకవర్గం టీడీపీ బాధ్యుడు పరిటాల శ్రీరామ్ కొని యాడారు. ఆదివారం ఆయన వర్ధంతి వేడుకలు బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలోని ఆయన ఘాట్ వద్ద జరిగాయి. కుటుంబ సభ్యులు, నాయకులు, అభిమానులు, పాల్గొని నివాళులు అర్పించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్, మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసులు, ముల్లాగూరి అయ్యప్ప, చిత్రా నాగభూషణ, బీదాల నారాయణ స్వామి, వెంకటేశ్వర రెడ్డి, చిదంబరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకున్న వెసీపీ నాయకుడు..

### మనస్థాపనతో రహదారిని తొలగించిన కాంట్రాక్టర్..

**విశాలాంధ్ర లేపాక్షి :** మీకు ఇష్టం వచ్చిన విధంగా ఎవరి నిధిలో తెచ్చ మా ఊర్లో ఎలా రహదారి ఏర్పాటు చేస్తారని మా పాలనలో రోడ్డు వేయటానికి మీరెవ్వరూ అంటూ వైకాపా పంచాయతీ స్థాయి నాయకుడు కాంట్రాక్టర్‌ను దూషించటంతో అతను మనస్థాపంతో చేసేదేమీ లేక రెండు రోజుల కింద వేసిన రహదారిని తొలగించిన సంఘటన లేపాక్షి మండలం నాయనపల్లి ఎస్సీ కాలనిలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది మండలంలో నీ నాయనపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని ఉప్పరపల్లి ఎస్సీ కాలనిలో సీసీ రహదారి ఏర్పాటుకు ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కోటా కింద రూ. 6.50 లక్షల నిధుల మంజూరు చేయించారు. ఈ నిధులతో నాయనపల్లి గ్రామ పంచాయతి ఉప్పరపల్లి ఎస్సీ కాలనిలో వారం రోజుల కింద 100 మీటర్లు సీసీ రహదారి, నాయనపల్లి ఎస్సీ కాలనిలో మురుగుకాలువను కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి. వారం రోజుల కింద వేశాడు. ఈ రెండు పనులు చేపట్టినా నిధులు కొద్దిగా మిగలటంతో గుత్తేదారు నాయనపల్లి ఎస్సీ కాలని లో నీ సప్లమ్మ దేవాలయం వద్ద ఆపరిశుభ్రంగా ఉండటంతో రెండు రోజుల కింద 15మీటర్ల సీసీ రహదారిని వేశాడు. దీనిపై మండిపడ్డ స్థానిక వైకాపా నాయకుడు నోటికి వచ్చిన విధంగా మా ప్రభుత్వంలో సీసీ రహదారి వేయటానికి మీరెవ్వరూ అంటూ గుత్తేదారుడిని ఇష్ట రాజ్యాంగం దూషించటంతో అతను ఆదివారం సాయంత్రం వేసిన రోడ్డును జెసిబి సాయంతో తొలగించాడు. ఈ సంఘటనను చూసిన స్థానికులు అభివృద్ధి చేసుంటే అడ్డపడి దూషించడం మంచి పద్ధతి కాదని వారిలో వారే చర్చించుకోవడం గమనాదం..

## వైఎస్ షర్మిలమ్మ పర్యటనకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**విశాలాంధ్ర-హిందూపురం:** అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు అనంతపురం విచ్చేస్తున్న సందర్భంగా, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆమెకు స్వాగతం పలికి, అనంతపురంలో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం కార్యక్రమానికి హిందూపురం నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు పదహైదు వాహనాల్లో -100 మంది నాయకులు కార్యకర్తలు బయలుదేరారు. పట్టణంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ బాలాజీ మనోహర్,ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అమానుల్లా, టౌన్ ప్రెసిడెంట్ జమీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిమూర్తి, నాగరాజు, డిసిసి వైస్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, డిసిసి జనరల్ సెక్రెటరీ ఇలియాస్, జిల్లా మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఫయాజ్, జిల్లా ఓబీసీ ప్రెసిడెంట్ తిరుపాల్, బి బ్లాక్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుహేబ్ ఖాన్, ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, చి లమత్తూరు లేపాక్షి హిందూపురం రూరల్ మండలాల అధ్యక్షుడు నరసింహప్ప, గంగాధరప్ప, బాబు, సంజీవప్ప, నద్రుల్ల, డిసిసి నెంబర్లు అయాజ్, దాసన్న, ముబారక్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ పేరిస్వామి, మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకురాలు వసుంధర, లక్ష్మి, రేష్మ, జబి, ఇద్రిస్ రవిగౌడ్, ఇర్ఫాన్, ముజామిల్,ఎం ఆర్ ఇలియాస్‌తోపాటు తదితరులు వెళ్ళారు.

## ఏఐటీయూసీలో 300 మంది కార్మికులు చేరిక..

**విశాలాంధ్ర- అనంతపురం అర్బన్ :** నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆదివారం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, మీటర్ రీడర్స్ ఎనర్జీ అసిస్టెంట్లు జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 300 మంది కార్మికులు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీలో చేరడం జరిగింది. ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు కార్మికులందరినీ సాదరంగా ఏఐటీయూసీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం బాల కాశిలు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు ఏ సమస్య వచ్చిన ఏఐటీయూసీ అండగా ఉంటుందని చెప్పారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మి కుల రెగ్యులర్ చేయకుండా ముఖ్యమంత్రి మోసం చేశాడని ఇప్పటికైనా వీరందరినీ సంస్థలు విలీనం చేసి నేరుగా వేతనాలు ఇవ్వాలన్నారు. సం స్థలో నెలవారి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎనర్జీ అసిస్టెంట్ల సమస్య పరిష్కరించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ముఖ్య నాయకులు ఇబ్రహీం, రమేష్ బాబు, రమాదేవి, ప్రకాష్, కోటేశ్వరరావు, దస్తగిరి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జయహొ బీసీ సదస్సును జయప్రదం చేయండి...

**విశాలాంధ్ర - అగళి :** మండల కేంద్రంలోని శ్రీ కన్యాకాపరమేశ్వరి కల్యాణమండపంలో మంగళవారం ఉదయం 10 :30 గంటలకు నిర్వహించే జయహెూ బిసి సదస్సును విజయవంతం చేయాలని జడ్పీటీసీ ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాలు మేరకు మడకశిరా నియెజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బికె పార్థసారధి, మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, మడకశిర అబ్జర్వర్ పులివెందుల పార్థసారథిరెడ్డి హాజరౌతారన్నారు. మండలం నుంచి అధిక సంఖ్యల్లో నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## తరలిన కాంగ్రెస్ శ్రేణులు..

**విశాలాంధ్ర-పరిగి:** ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఉమ్మడి జిల్లాల పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా పరిగి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేటీ శ్రీధర్ ఆధ్వర్యం లో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా నాయకులు కేటీ శ్రీధర్ మాట్లాడుతూ దివంగత ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి తనయ వైఎస్ షర్మిల చేపట్టిన జిల్లాల పర్యటన విజయవంతం చేయాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎకతాటిపై నిలబడాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు.

## మాదిగల మహా ధర్నాను విజయవంతం చేయండి ..

**విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్:** మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పట్టణం నందు వినాయక సర్కిల్ నందు నియోజకవర్గస్థాయి మాదిగల చైతన్యమహాధర్నను ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహించినటువంటి చైతన్య మహా ధర్నాను నియోజకవర్గంలో ఉన్న మాదిగలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్ మాదిగ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జనాభా ప్రాతిపదికన రెండవ స్థానంలో ఉన్న ఎస్సీ జనాభాకు ఇంతవరకు ఒక అంబేద్కర్ భవనం నిర్మించలేదు అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి స్థలం కోసం పలుమార్లు అధికారులను, ప్రభుత్వ పెద్దలను విన్నవించిన స్పందన లేదన్నారు. గ్రామాలలో నేటికీ మౌలిక వసతులు పైన నిర్లక్ష్యం తగదన్నారు. రాజకీయాలలో అన్ని పార్టీల్లో మాదిగలప్రాతినిధ్యం పెరిగే విధంగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు.మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిఆర్ పెన్నప్ప మాదిగ, ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు వన్నూరు స్వామి మాదిగ, తాలూకా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి గోవిందు మాదిగ, తాలూకా ప్రధాన కార్యదర్శి సిరిగేదొడ్డి తిప్పేస్వామి, తాలూకా నాయకులు కోటి, మెచ్చిరి రాము, కలుగోడు హనుమంతు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులకు ఘన సన్మానం

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజీలో విద్యా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ యూనియన్ కు విశేష సేవలను అందించిన విశ్రాంతి ఉపాధ్యాయులు విడపనకల్లు మాజీ జడ్పిటిసి సభ్యులు ఏపీటీఎఫ్ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షుడు సింగాడి తిప్పయ్యను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఏపీటీఎఫ్ యూనియన్‌కు ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ లిఖిత, జిల్లా నాయకులు హనుమప్ప, సాకే భాస్కర్, బందారు నారాయణ స్వామి, తదితర నాయకులు ఉపాధ్యాయుల హక్కులపై అలుపెరగని పోరాటాలు నిర్వహించిన సింగాడి తిప్పయ్య సేవలను ప్రశం సించారు.

# రంగనాయకులు మృతి పార్టీకి తీరని లోటు

## మాజీ ఎమ్మెల్యే బీకే ఘన నివాళులు

**విశాలాంధ్ర-గోరంట్ల:** గోరంట్ల మండలంలోని గౌనివారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డీలర్ రంగనాయకులు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు, విషయం తెలుసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే బీకే.పార్థసారథి గౌనివారి పల్లి లోని వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంగనాయకులు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. అలాగే మండల కన్వీనర్ సోమశేఖర్, సిద్దలింగప్ప, నీరుగంటి చంద్ర,పార్ల మెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప యాదవ్, మైనార్టీ సెల్ సహాయ కార్యదర్శి అజ్మతుల్లా, నీలకంఠ రెడ్డి, బెల్లాల్ చెరువు చంద్ర,జయరామ్, మాజీ సర్పంచ్ తిరుపాల్, టిడిపి సీనియర్ నాయకులు ఉత్తమ రెడ్డి, రంగనాథం,టిడిపి జిల్లా కార్య దర్శి బీరే వేణు గోపాల్ రాయల్, చాకలి రామచంద్ర, మల్లాపల్లె వెంకటరెడ్డి, మరెడ్డిపల్లి నరసింహులు,మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఖాన్, శ్రీనివాసులు, మని శేఖర్ రెడ్డి, అగిసం భరత్ కుమార్, బొబ్బిలి రామ్మోహన్, కురువ మల్లికార్జున, సోమశేఖర్, జి.నాగభూషణం, శీనప్పల్లి రవికుమార్, కమ్మలవాండ్లపల్లి శ్రీనివాసులు, నాగేంద్ర, మల్లికార్జున, ఇమామ్ సాబ్, రాఘవేంద్ర వాల్మీకి, తలారి శ్రీనివాసులు, మధుసూదన్, సునీల్ కుమార్, చాంద్ బాషా, మురళీ,మేకల నర్సింహులు, రాజేష్, అనిల్‌కుమార్, లక్ష్మినర్సు, రామకృష్ణ,గంగాధర్, ఆంజనేయులు, రంగప్ప, వెంకట్రామప్ప, లక్ష్మి నారాయణ, పగడాల ప్రభాకర్,బూదిలివాండ్లపల్లి బాలకృష్ణ,మరెడ్డిపల్లి నరసింహప పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప నివాళి



**విశాలాంధ్ర-గోరంట్ల:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డీలర్ గౌనివారిపల్లి రంగనాయకులు మృతి చెందడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్ప విచారం వ్యక్తం చేశారు. గౌనివారిపల్లి పంచాయతీలో మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప రంగనాయకులు పార్థివ దేహానికి నివాళులర్పించారు, అలాగే తెలుగుదేశం పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని పరామర్శిం చారు. అలాగే మాజీ టీడీపీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ సభ్యులు హంపయ్య, మాజీ సర్పంచ్ నరేష్‌కుమార్, మాజీ చెరువు సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, గోరంట్ల పట్టణ నాయకులు హేమ సుందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.